విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181,
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శుక్రవారం 26 జులై 2024 | పేజీలు : 4 వేల : రూ.2

## తెలంగాణ బడ్జెట్ పై సీఎం రేవంత్ రెడ్డి
# ఆసక్తికర వ్యాఖ్యలు




**మన వార్త** తెలంగాణలో ఆరు గ్యారెంటీలకు హామీ పత్రం ఈ బడ్జెట్ అని, ఆర్భాటపు అంకెలు కాకుండా వాస్తవపు లెక్కల బడ్జెట్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి 2024-25 వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా..ఈ బడ్జెట్ ప్రజల ఆకాంక్షలు, రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించారని సీఎం ప్రశంసించారు. అలాగే ఆరు గ్యారెంటీలకు హామీ పత్రం ఈ బడ్జెట్ అని స్పష్టం చేశారు. అంతేగాక ఆర్భాటపు అంకెలు కాదు, వాస్తవపు లెక్కల బడ్జెట్ ఇది అని తెలిపారు. ఇక కేంద్రం వివక్ష.. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాల మధ్య తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేలా ఈ బడ్జెట్ ను రూపొందించిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమాత్యులు మల్లు భట్టి విక్రమార్క కి, వారి బృందానికి నా అభినందనలు అంటూ రేవంత్ రెడ్డి ఎక్స్ లో రాసుకొచ్చారు.

# మళ్లీ మొదలైన వర్షాలు



**మన వార్త** ప్రస్తుతం వర్షకాలం కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ క్రమంలోనే.. అటు ఏపీతో పాటు తెలంగాణలో కూడా గత కొన్ని రోజులుగా ఎక్కడ చూసిన విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.`తెలంగాణలో మరో మూడు రోజులు పాటు ఈ వర్షాలు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని తాజాగా హైదరాబాద్ వాతవరణ శాఖ హెచ్చరించింది. ఎందుకంటే.. ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద అల్పపీడనం కేంద్రీకృతమైందని.. ప్రస్తుతం ఇది తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా కొనసాగుతుందని తెలిపింది. ఇక ఈ అల్పపీడనం కారణంగానే రాష్ట్రంలోని వర్షాలు కురుస్తున్నాయని వాతవరణ శాఖ తెలిపింది. ఈ క్రమంలోనే.. నేటి తెల్లవారుజాము నుంచే నగరంలో పలు ప్రాంతాల్లో చిరు జల్లులతో ముసురు మొదలవ్వగా, మరి కొన్ని ప్రాంతాల్లో మధ్యహ్నాం నుంచి ముసురు వాన పడుతుంది.ఇక నేడు రాష్ట్రంలో ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ, ములుగు, కామారెడ్డి, సంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలపడమే కాక ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మరోవైపు రంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. ఇకపోతే బుధవారం ఉత్తర, మధ్య తెలంగాణలో మోస్తరు - భారీ వర్షాలు, దక్షిణ దక్షిణ తెలంగాణలో మధ్యాహ్నాం - తేలికపాటి - మోస్తరు వర్షాలు కురిశాయి. హైదరాబాద్ నగరంలో ఈ రోజు సాయంత్రం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మరి, రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు ఇలానే కొనసాగడంపై మీ అభిప్రాయలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

## తెలంగాణ బడ్జెట్ పై ఎమ్మెల్యేల అభిప్రాయం..




**మన వార్త** తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈరోజుల అసెంబ్లీలో 2024-25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే.. ఈ మేరకు ఏ రంగాలకు ఏ విధంగా కేటాయింపులు జరిపారో వెల్లడించారు.అంతేకాకుండా.. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో ప్రభుత్వ పాలనపై వెల్లడించారు. అయితే.. ఈ బడ్జెట్‌లోపై ప్రధాని విపక్ష పార్టీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే స్పందించారు.. మధన్ మోహన్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం బడ్జెట్ అని, ఇది రైతు బడ్జెట్ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ వచ్చిన పదేళ్లలో నీటిపారుదల ప్రాజెక్టులు అని డబ్బులు తగలేశారని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు.. త్రాగు నీటి సదుపాయాలు లేవన్నారు. స్కూల్స్ లో టీచర్స్ లేరని, వైద్య, విద్య రంగాలకు నిధులు కేటాయింపు చేయడం జరిగిందన్నారు. జాబ్ క్యాలండర్ కూడా పెట్టడం జరిగిందని, సెప్టెంబర్ 5,6 లోగా గ్లోబల్ మేదో సంపత్తి కోసం స్కిల్ యునివర్సిటీ పెట్టే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాళేశ్వరం కు లక్షల కోట్లు తగల వేశారని, అన్ని రంగాలకు ,సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు పెట్టారన్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మాదిరి అంకెల రూపంలో బడ్జెట్ పెట్టకుండా.. అన్ని శాఖలకు బడ్జెట్ కేటాయించాము. వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఒక్కో రంగానికి ఎన్ని డబ్బులు కేటాయిస్తున్నం అనేది విపులంగా వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు జరగాలని కేటాయింపులు చేయడం జరిగింది. గత బడ్జెట్ లో కన్న వైద్య విద్య కోసం కేవలం ఇన్ఫ్రాస్ట్రక్చర్ మాత్రమే ఏర్పాటు చేశారు. ఎక్కడ సిబ్బంది లేదు. 9వేల పై చిలుకు బడ్జెట్ పెట్టీ.. వైద్య విద్య కు పూర్వవైభవం తీసుకు రావాలని ప్రభుత్వం భావిస్తుంది. బడ్జెట్ ను తులనాడే విధంగా కేసిఆర్ మాట్లాడారు. గత బడ్జెట్ పెపర్లకు పరిమితం అయ్యింది. కేసిఆర్ ఇంకా ఊహల్లో ఉండకుండా.. బడ్జెట్ ను ఆహ్వానించాలి.' అని అన్నారు. ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. వాస్తవానికి బడ్జెట్ దగ్గర ఉంది. అందుకే ప్రతిపక్షానికి మింగుడు పడటం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు గంగలో కలిపారు. లక్ష రూపాయల రుణమాఫీ ఇప్పటికే చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కింది. ఇప్పటికి పెండింగ్ బిల్లులు రావడం లేదు. వంశీ కృష్ణ..అచ్చం పేట కాంగ్రెస్ ఎమ్మెల్యే.. ఎన్నడూ లేని విధంగా ఈ రోజు కేసీఆర్ మీడియా పాయింట్ కి వచ్చిండు.. తొందర్లోనే కోర్టు బోన్ లోకి వస్తాడు.. కేసీఆర్ ఊహల్లో బతికిండు.. ఇంకా నేనే రాజు అనుకుంటున్నాడు.. మీరు పెట్టిన బడ్జెట్ ఎవరికి ఉపయోగపడలేదు.. నీళ్ళు నిధులు నియామకాల కోసమే తెలంగాణ తెచ్చుకుంది.. కానీ గత ప్రభుత్వం నీళ్ళు ఇవ్వలేదు..నిధులూ ఇవ్వలేదు.. ఇంక నియామకాల ఉసే అస్సల్ లేదు.. అప్పులు చేసి తెలంగాణ ప్రజల జీవితాలపై వేశారు..' అని వ్యాఖ్యానించారు.

## నిత్యవసర సరుకుల ధరలతో
# సామాన్యుల బేజారు...!




**మన వార్త** సామాన్యులకు నిత్యావసర ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. పప్పు, ఉప్ప నుంచి మొదలు చికెన్, మటన్, కూరగాయల వరకు ధరలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఒకప్పుడు మార్కెట్ లో సంచి తీసుకుని వెళ్తే వంద రూపాయలకు సంచి సగం వచ్చేవని.. కానీ ఇప్పుడు రెండు ఐటమ్స్ రావడమే కష్టంగా మారింది. ఇటీవల కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రతిదీ కిలో రూ.60 నుంచి రూ.100 వరకు పలుకుతుంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## వదిన,ఇద్దరి పిల్లలను చంపి ఆపై ఆత్మహత్య




**మన వార్త** తనకు ఇష్టం లేని పెళ్లి చేశారని అన్న కుటుంబంపై కక్ష పెంచుకున్న తమ్ముడు వదినను, ఇద్దరు పిల్లలను పీక కోసి హతమార్చాడు. ఆపై అతనూ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తిరుపతిలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తిరుపతి పద్మావతి నగర్‌కు చెందిన టీపీ దాస్ ప్రైవేటు ఉద్యోగి. ఆయన తమ్ముడు మోహన్ (36) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. 2019లో అతనికి వివాహం చేశారు. పలు వివాదాల కారణంగా అతని భార్య 2021లో అతన్ని వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది.ఆ తర్వాత తమ్ముడి భార్యతోను, ఆమె పుట్టింటివారితోను మాట్లాడిన దాస్.. వారిద్దరూ కలిసి ఉండేలా ఒప్పించాడు. ఆ సమయంలోనే తనకు ఇష్టం లేని పెళ్లి చేశావంటూ మోహన్ తన అన్న దాస్‌పై దాడికి పాల్పడ్డాడు. ఇదిలావుంటే దంపతులిద్దరి మధ్య మళ్లీ వివాదాలు రావడంతో మోహన్ భార్య మళ్లీ పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మోహన్ మానసికంగా కృంగిపోయాడు. చెన్నైలోనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్న మోహన్ తరచూ తిరుపతిలోని అన్న వద్దకు వచ్చి వెళుతుండేవాడు. అదే విధంగా రెండు రోజుల క్రితం తిరుపతికి వచ్చిన మోహన్.. బుధవారం సాయంత్రం అన్న కుమార్తెలు దేవశ్రీ (13), నీరజ (10)లను స్కూల్ నుంచి తీసుకొచ్చి ఇంటివద్ద దింపి బయటికి వెళ్లాడు. ఆ తర్వాత అన్న లేని సమయంలో ఇంటికి వచ్చిన మోహన్.. కత్తితో అన్న కుమార్తెలిద్దరినీ, వదిన సునీత (40)ను విచక్షణారహితంగా పొడిచి హతమార్చాడు. ఆ తర్వాత ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ తర్వాత ఇంటికి వచ్చిన దాసు లోపలి నుంచి తలుపు గడి పెట్టి ఉండటంతో వెనుక నుంచి తలుపు తీసుకొని లోపలికి వెళ్లాడు. ఇంట్లో భార్యాపిల్లలు రక్తపు మడుగులో పడి ఉండటం, మోహన్ లోపలి గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఉండటం చూసి నిర్ఘాంతపోయాడు. అతని సమాచారం మేరకు ఎస్పీ సుబ్బరాయుడు, ఏఎస్పీ కులశేఖర్ ఘటనాస్థలికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. దాసును కూడా విచారిస్తున్నామన్నారు.

# సిపిఎం పార్టీ సానుభూతిపరుడు చేను అనంత రాములు మృతి




**భద్రాద్రి కొత్తగూడెం , జూలై 25(మన వార్త ప్రతినిధి)**సుజాతనగర్ గ్రామం వాసి సిపిఎం పార్టీ సానుభూతిపరులు చేను అనంతర రాములు అనారోగ్యంతో చనిపోయినారు. వారి భౌతికకాయానికి సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య పూల దండ వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్. కాట్రాల తిరుపతిరావు గూని నాగచందర్ చల్లా ఏడుకొండలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## చిన్నవెంకటరామయ్య ఆధ్వర్యంలో బుక్స్ గొడుగులు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం , జూలై 25(మన వార్త ప్రతినిధి)** పోతురాజు రామయ్య వర్షా కాలాన్ని దృష్టిలోపెట్టుకొని,తవిషల గూడెం అంగన్వాడీ పిల్లలకు డ్రాయింగ్ బుక్స్ మరియు గొడుగులు మరియు స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది.మరియు ఇల్లందుల పాడు తండా ప్రైమరీ స్కూల్ పిల్లలకు మరియు అంగన్వాడి పిల్లలకు డ్రాయింగ్ బుక్స్ గొడుగులు మరియు స్నాక్స్ ఇవ్వడం జరిగింది. పాండురంగాపురం,పాండురంగాపురం తండా, తవిశలగూడెం, ఇల్లందులపాడు తండాలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్స్ , రైన్ క్యాప్స్ మరియు గొడుగులు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ పెద్దమ్మ తల్లి టెంపుల్ ధర్మకర్త ఆడెపు చిన వెంకట్రామయ్య , మాజీ పాండురంగాపురం సర్పంచ్ జీవన్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ భూక్య బిచ్చ,ఇట్టబోయిన రాజశేఖర్ జక్కుల సురేష్ పాల్గొన్నారు

## శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర మహోత్సవాలు



**వేములవాడ జూలై 25 ( మన వార్తా ప్రతినిధి )** అశాడ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలు ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ ఛైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించే బోనాల జాతర మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మొదటి రోజు శనివారం ఉదయం అమ్మవారికి విశేష అభిషేకములు నిర్వహించనున్నారు.అనంతరం అమ్మవారు శాఖంబరీ అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారని పేర్కొన్నారు.రెండవ రోజు ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారని తెలిపారు.సాయంత్రం 6 గంటలకు విజయవాడకు చెందిన ప్రభ బృందం ఆధ్వర్యంలో వైవిద్యమైన వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.గొర్రె పొట్టేళ్ళు,తొట్టెండ్లు,పలహార బండ్లు,పోతరాజుల విన్యాసాలు,నృత్యాలతో డప్పు వాయిద్యాల మధ్య పట్టణ పురవిధుల గుండా అమ్మవారు ఊరేగింపు ఉంటుందని తెలియజేశారు.చివరి రోజు సోమవారం అమ్మవారికి పుష్పాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర మహోత్సవాలను ఘనంగా ముగించనున్నట్లు తెలిపారు.మూడు రోజుల పాటు కన్నుల పండువగా నిర్వహించే అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు స్వీకరించాలని ఆలయ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం కాంగ్రెస్ సేవాదళ్అధ్యక్షుడు



**సదాశివపేట జూలై 25 మన వార్త** సదాశివపేట కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు ఇతర రాష్ట్రాలకు ప్రాముఖ్యత ఇచ్చి బడ్జెట్లో రాష్ట్ర ప్రస్తావన లేకపోవడం శోచనీయం అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు కోల్కూర్ సంగమేశ్వర్ విలేకరులతో మాట్లాడుతూ బీహార్ ఆంధ్రప్రదేశ్ కు భారీ ఎత్తున నిధులు కేటాయించి తెలంగాణ ను మార్చారని విమర్శించారు బడ్జెట్లో ఎక్కడ తెలంగాణ ప్రస్తావని లేకపోవడం తెలంగాణకు కేటాయింపులు ఉంటాయని ఎంతో ఆశగా ఎదురు చూస్తే నిరాశ తప్ప లేదన్నారు తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మోసంచేసిందని విమర్శించారు తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిని కలిసిన బిజెపి నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 25 (మన వార్త ప్రతినిధి )**

న్యూఢిల్లీ నార్త్ బ్లాక్, గల్ఫ్ లింక్స్ నందు కేంద్ర హెూం శాఖ సహయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ , మాజీ మంత్రివర్యులు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన బిజెపి జిల్లా నాయకులు, పీఎం విశ్వకర్మ కోఆర్డినేటర్ ఆకుల నాగేశ్వరరావు గౌడ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి విజయ్ కుమార్, శ్రీనివాస్, విశ్వకర్మ స్టేట్ ఇంచార్జ్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం



**సంగారెడ్డి జూలై 25 మన వార్త** సంగారెడ్డి జిల్లా కంది మండలం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు గురువారం మంత్రి మృతుల కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా పూర్తిస్థాయిలో ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు పుల్కల్ మండలానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందిన ఘటనపై దిబ్బ%శీ%తి వ్యక్త చేశారు సంగారెడ్డి వద్ద 161 వ జాతీయ రహదారిపై అందోల్ నియోజకవర్గం లో ని పుల్కల్ మండలం గంగోజిపేట కు చెందిన సందీప్, నవీన్ గొంగుల్లూర్ గ్రామానికి చెందిన అభిషేకలు కంది మండల కేంద్రంలోని అక్షయపాత్ర లో పని ఈ ముగ్గురు చేస్తున్నారని ఈ ముగ్గురు యువకులు బైక్ పై డ్యూటీకి వెళుతున్న క్రమంలో వెనకనుంచి లారీ ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందాడం బాధాకరమన్నారు మృతి చెందిన యువకులకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే పోస్టుమార్టం నిర్వహించాలని ఆస్పత్రి సూపర్ ను ఆదేశించారు

# వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉండాలి



**-వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి..**

**వేములవాడ, జూలై 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పరిధిలో ఉన్న గంజి వాగును వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తో కలసి పరిశీలించిన ఏఎస్పీ.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ,జిల్లాలో రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలని,విపత్కర సమయాల్లో సహాయం కోసం డయల్100కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అంధిస్తే తక్షణ సహాయక చర్యలు చేపట్టడం జరుగుతున్నరు,వాగులు,వంకలు,నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటుంది కావున వాటి వద్దకి ఎవరు వెళ్లవద్దని, వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని,వైర్లను గానీ చేతులతో తాకవద్దన్నారు.వాహనాదారులు వర్షంలో ప్రయాణం చేయాల్సి వచ్చినప్పుడు రోడ్లపై నీరు ప్రవహించే చోట అప్రమత్తంగా ఉండాలని,బురద కారణంగా టైర్లు జారి ప్రమాదానికి గురయ్యే అవకాశాలుంటాయన్నారు.గ్రామాలలో పాత ఇండ్లు, గుడిశ లలో,శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయే పరిస్థితిలో ఉంటే పోలీస్ వారికి సమాచారం అందిస్తే సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామని అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్ల పై వరద ఉదృతితో రోడ్లు తెగిపోయినా, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఎవరు వెళ్లకుండా రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాడం జరిగిందన్నారు.

## వేములవాడ జూనియర్ కళాశాలలో వసతులు పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



**వేములవాడ, జూలై 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులు, భవనం, స్విచ్ బోర్డ్స్, ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, టాయిలెట్స్, కళాశాల మైదానం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గతేడాది ఇంటర్ ఫలితాలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. కళాశాల మైదానంలో నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. తరగతి గదులు, ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కళాశాలలో కావాల్సిన సౌకర్యాలపై ఒక నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ఆయా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతామని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి....




**హన్మకొండ జూలై 25 మనవర్త ప్రతినిధి (కోడెపాక శ్రీకాంత్ )**

కాకతీయ యూనివర్సిటీలో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఏబీఎస్ఎఫ్ కెయు అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యథిగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాని తక్కువ బడ్జెట్ కేటాయించి విద్యార్థులకు అన్యాయం చేయడం జరిగిందని అన్నారు సీఎంప్రభుత్వ రేవంత్ రెడ్డి స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ కోరారు స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని అన్నారు పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నీ విడుదల చేయాలనీ అన్నారు ప్రభుత్వ సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులు కాస్మోటిక్ బిల్లులు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్యను అందించాలని అన్నారు కాకతీయ యూనివర్సిటీకి ఎక్కువ బడ్జెట్ కేటాయించి రెగ్యులర్ వీసీ నీ నియమించి విద్యార్థులపక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఉండి విద్యార్థులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాము అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కెయు ఇంచార్జ్ మచ్చ పవన్ కళ్యాణ్ కెయూ ఉపాధ్యక్షులు హర్షం చరణ్ కిరణ్ సాయి వెంకటేష్ భరత్ సురేష్ షుకూర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుడిని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 25 మన వార్తా ప్రతినిధి )**


కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డు ఎస్సిబి నగర్ లో విద్యుత్ ప్రమాదానికి గురై కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు దుర్గప్రసాద్ ను టీపీసీసీ నాగా సీతారాములు పరామర్శించారు. దుర్గాప్రసాద్ కుటుంబానికి మున్సిపల్ శాఖ అధికారులు, పాలకమండలి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని, ఖర్చుకు వెనుకాడకుండా మంచి వైద్యం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. మరోసారి మున్సిపాలిటీలో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తగా ఉండి కార్మికులకు అవసరమైన అన్ని రక్షణ పరికరాలను అందిచాలని దుర్గాప్రసాద్ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట 5 వార్డు కౌన్సిలర్ తలుగు అనీల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల వెంకట్, బొల్లం ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి ఉత్తమ విద్యార్థులను తయారు చేసిది ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది




**సదాశివపేట జూలై 25 మన వార్త** సదాశివపేట మండలంలోని కంబాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పదోన్నతి పై మరియు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సమాజానికి ఉత్తమ విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు ఆరు సంవత్సరాలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన సురేందర్ భౌతిక వనరులను సమకూర్చి మరియు విద్యార్థులకు ప్రతి సంవత్సరం రాత సామాగ్రి అందించి ఉత్తమ బోధనకు కృషి చేశారని ఆయన తెలిపారు. పాఠశాలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రస్తుత మండల విద్యాధికారి శంకర్ తెలిపారు. పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులు సురేందర్ మరియు శ్రీనివాసులను బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రేఖ లను నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీహరి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పుణ్యవతి మాజీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి..



**హుస్నాబాద్ జులై 25(మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**

హుస్నాబాద్ పట్టణం దేశ పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపి విభజన సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,ములుగు జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీ,బయ్యారం ఉక్కు పరిశ్రమ, తెలంగాణ రాష్ట్రానికి అధిక నిధులు రాబట్టడంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ తోపాటు మిగతా బిజెపి పార్లమెంటు సభ్యులు వెంటనే పూర్తిగా నైతిక బాధ్యత వహిస్తూ తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ దేశంలో అన్ని ప్రాంతాలను రాష్ట్రాలను సమానంగా, సమపాళ్లలో చూడవలసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ,బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు భయపడి ప్రధాన మంత్రి పదవి కాపాడుకోవడానికి, వారు కోరిన కోరికలు అన్నింటిని బడ్జెట్ లో పెద్ద సంఖ్యలో నిధులు కేటాయించడం,విభజన హామీలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా వదిలేయడం పట్ల బిజెపి రాష్ట్ర నాయకుల తెలంగాణ వ్యతిరేఖ వైఖరిని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామిక వాదులు సిపిఐ అనుభంద సంఘాలు అర్థం చేసుకోని ముక్తా కంఠంతో ఎక్కడికక్కడే ఖండించి తమ నిరసన తెలిపాలని గడిపె మల్లేశ్ కోరారు.

# ఫ్యాక్ట్ కంపెని ఉత్పత్తుల గురించి రైతులకు అవగాహన..



**జమ్మికుంట, జూలై 24( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం మడిపల్లి లోని రైతు వేదికలోఫ్యాక్ట్ కంపెనీ ఉత్పత్తులు వాటి వినియోగం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వివిధ పంటల సాగు,కలుపు, పురుగు తెగులు, నివారణ గురించి రైతులకు సూచించారు. అనంతరం జమ్మికుంట మండల వ్యవసాయాధికారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలైన రైతుబంధు, రైతు బీమా లబ్ధి పొందేందుకు తమ వివరాలు నమోదు చేసుకోవాలని, రెగ్యులర్ గా అప్డేట్ చేసుకోవాలని కోరారు. ఫ్యాక్ట్ జోనల్ మేనేజర్ రవీందర్ తమ ఉత్పత్తుల వివరాలు,ఉపయోగం వాటి పనితీరు గురించి రైతులకు వివరించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మడిపల్లి గ్రామ రైతులకు దోమతెరలను ఉచితంగా పంపిణీ చేసి డాక్టర్ సంధ్య ద్వారా సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. భారత సుస్థిర పతి యాజమాన్య పథకం పియు మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యం పెంపొందేలా పోషక యాజమాన్యం మరియు సమగ్ర సస్యరక్షణలో రసాయనేతర పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, తప్పనిసరి పరిస్థితుల్లో పురుగు మందులు పిచికారి చేసినట్లయితే మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. బయో ఫెర్టిలైజర్స్ ,నానో యూరియా వినియోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు, జమ్మికుంట వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి ,జమ్మికుంట రైతు ప్రగతి చైర్మన్ సంద మహేందర్, డైరెక్టర్లు, సి. ఈ. ఓ సాగర్, బిసిఐ సిబ్బంది రఘు ,రమేష్, రైతులు పాల్గొన్నారు.

# మండల పంచాయతీ అధికారిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**మనవార్త హసన్ పర్తి ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ (జూలై 25)**
హసన్ పర్తి మండలం పంచాయతీ ఆఫీసర్ కరుణాకర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి విషయం లో గాని ప్రజల సమస్యల పరిష్కరించడం లో గాని ఎంపీఓ పాత్ర కీలకమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్లులు తంగెళ్ల పల్లి తిరుపతి, కాంటెస్టెడ్. జెడ్పిటీసి రేణిగుంట్ల అశోక్, కాంగ్రెస్ నాయకులు పల్లె దయాకర్, చందరాజు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# 1056 ప్రభుత్వ భూమి పరిశీలన



**అమీన్పూర్, జూలై 25 (మన వార్త )**
అమీన్పూర్ 1056 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమి విస్తీర్ణం 19 ఎకరాల37 గుంటలు కాగా కొంతమంది అక్రమార్కులు ఇతర సర్వే నెంబర్లతో 1056 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో చొరబడి నిర్మాణాల చేస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదుల మేరకు స్థల పరిశీలన చేశామని, సర్వే నిర్వహించిన అనంతరం ప్రభుత్వ భూమిలో ఉన్న నిర్మాణాలపై చర్యలు చేపడతామని అన్నారు. ఈ పరిశీలనలో ఎమ్మార్వో తో పాటు ఆర్ ఐ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

# గార్డియన్ స్కూల్లో ఘనంగా బోనాలు....



**జమ్మికుంట, జూలై 24( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపల్లిలోని సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం లస్కర్ బోనాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మహంకాళి అమ్మవారి చిత్రపటానికి పూలు పండ్లు సమర్పించి, మట్టి పాత్రలతో బోనం తయారుచేసి నైవేద్యాన్ని సమర్పించారు. పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుస్ పిల్లలకు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియపరచి రానున్న రోజుల్లో సాంప్రదాయాలను కాపాడే రకంగా విద్యార్థి దశ నుండే వారికి అలవర్చాలని చదువుతోపాటు సంస్కృతి క్రమశిక్షణ సాంప్రదాయాలు చిన్నప్పటి నుండే నేర్పించడమే మా ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు న్యాయం చేయాలి....



**-బీసీ మోర్చాఎస్సీ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు.**
**హుస్నాబాద్ జులై 25 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నోటిఫికేషన్లో ఉమ్మడి జిల్లాలోని నాలుగు మండలాల నిరుద్యోగులకు న్యాయం చేయాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భక్తుల శంకర్ బాబు ఆరోపించారుగతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు స్థానికత సమస్యను నిరుద్యోగులు విన్నవించిన పెడ చేవిన పెట్టి నాలుగు మండలాల నిరుద్యోగులకు అన్యాయం చేశారనిగురువారం హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు అనాలోచిత విధానాల వల్ల జిల్లాల పునర్విభజనలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, బెజ్జంకి నాలుగు మండలాలు సిద్దిపేట జిల్లాలో చేర్చడంతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ 327 పోస్టులకు నోటిఫికేషన్ 1 మార్చి నెలలో వేయగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారు రిలీజ్ చేసిన నోటిఫికేషన్ లో ఉమ్మడి జిల్లాలోని నాలుగు మండలాల నిరుద్యోగులు (లోకల్ )స్థానికతను కోల్పోయారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఇచ్చిన నోటిఫికేషన్ లో (లోకల్)స్థానికంగా ఉన్న జిల్లాలకు మాత్రమే 95 శాతం (లోకల్)స్థానికతను వర్తింపజేసి ఉద్యోగం కల్పిస్తారు. ఇదే విషయాన్ని నోటిఫికేషన్ విడుదలైనా 15 రోజులకే నాలుగు మండలాల నిరుద్యోగులు కలిసి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విన్నవించగా, డిప్యూటీ సీఎం బట్టి విక్రమ కు తెలియజేసినట్లు పలు వార్త పత్రికల్లో వార్తలు వచ్చాయి. కానీ ఈనెలలో జరిగిన పరీక్షలో హాల్ టికెట్ పై నాన్ లోకల్ గా స్టేషస్ చూపించగా, నాలుగు మండలాల నిరుద్యోగులు కంగు తిని, నిరాశాకు గురియ్యారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నాలుగు మండలాల నిరుద్యోగుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. నాలుగు మండలాల నిరుద్యోగులకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగం చేయాలనే కళా కళగానే మిగిలిపోయేలా ఉంది. ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో హుస్నాబాద్ ప్రాంతాన్ని ఒక్క బ్రాండ్ గా ఉంచుతానని మాట ఇచ్చారు. కానీ ఉమ్మడి జిల్లాలోని మూడు మండలాల నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా మంత్రి ఈ విషయంలో చిత్తశుద్ధి చాటి, నోటిఫికేషన్ రిజల్ట్స్ వచ్చేలోపు అయినా నాలుగు మండలాల నిరుద్యోగులకు స్థానికతను వర్తింపజేయాలని, ఇటీవల రిలీజ్ చేసిన రెండో నోటిఫికేషన్లో అయినా నాలుగు మండలాల నిరుద్యోగులకు లోకల్ స్థానికతను వర్తింపజేసే విధంగా కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో నాలుగు మండలాల నిరుద్యోగులను ఐక్యం చేసి, వారి పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్, బీజేపీ సీనియర్ నాయకులు అశాడపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిక్షించండి

## ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాన్ని దిగ్విజయం చేయండి




**జూలై 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా ప్రజలకు పిలుపునిచ్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని జర్నలిస్టుల కాలనీలో వన మహోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా పుట్టినరోజును పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కాలనీలో జర్నలిస్టులు అంతా కలిసి మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని హరిత తెలంగాణ తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని అందరం కలిసి దిగ్విజయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, మోకాల్ల ఎల్లారెడ్డి,మహేష్, , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండీ రఫీక్ , సయ్యద్ రసూల్, కొత్వాల్ శ్రీనివాస్ ,జితేందర్ రావు, షేక్ రియాజ్, కృష్ణారెడ్డి, జబ్బార్, దేవరాజ్, ఫహద్ పాషా, ముషాయిద్, గంగాధర్, దెబ్బేటి ప్రవీణ్, రజినీకాంత్,హరీష్, శభాష్,నయిమొద్దీన్, శ్యామ్, జునైద్, విష్ణు, ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షులు అక్ర పాషా, మాజీ ప్రధాన కార్యదర్శి ఓలీ మహమ్మద్, యూసుఫ్, షాహిద్,అబ్బు, సదానందం లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# టేకుర్తి ఆదర్శ పాఠశాలలో శిక్ష సప్త హా వేడుకలు



**ఇల్లందకుంట : జులై 25 ( మన వార్త ప్రతినిధి )**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని టేకుర్తి గ్రామం లోని తేకూర్తి ఆదర్శ పాఠశాలలో నూతన జాతీయ విద్యా విధానం 20 20 ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున కేంద్ర ప్రభుత్వం నిర్వహించే శిక్ష సప్త వేడుకలు ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు నిర్వహించే భిన్నత్వంలో ఏకత్వంలో సూచించే ప్రదర్శనలైనా బోనాలు బతుకమ్మ వేడుకలు ప్రదర్శించారు, అదేవిధంగా జాతీయ సమగ్రతను పెంపొందించే పోస్టర్లు నినాదాలు తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ బాబు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయానికి బండి సంజయ్ లక్షా ఇరవై వేలు సహాయం..



**జమ్మికుంట, జూలై 24( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతుక్కులాగూడెం లోని శ్రీ భక్త ఆంజనేయ దేవాలయ అభివృద్ధికికరీంనగర్ పార్లమెంటు సభ్యులు ,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజీవ్ కుమార్ లక్ష ఇరువై (120000) వేయిల రూపాయలు గ్రానైట్ కోసం సహాయం అందించారు. దేవాలయ అభివృద్ధి కోసం మంత్రి తో మాట్లాడి సహాయం చేయడానికి సహకరించిన పొనగంటి రవికుమార్ (పీ జే ఆర్) కు ఆలయ కమిటీ,గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, ఆకుల కిషన్, రావుల మహిపాల్,పొనగంటి రమేష్ (రాంబాబు ),పొనగంటి సంపత్ (డిష్ ), కడెం సురేష్,పొనగంటి తిరుపతి, పొనగంటి సతీష్( వాటర్ ప్లాంట్) కాసర్ల సురేష్, సంద మహేందర్,శెట్టి ఉదయ భాస్కర్, ఆకుల పోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం వంచించగా, రాష్ట్రం కరుణించింది....



**-జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్**

**వేములవాడ, జూలై 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరగగా. రాష్ట్ర బడ్జెట్ వల్ల తెలంగాణ ప్రజలకు న్యాయం చేకూరిందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై స్వామి యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ నిరాశపరచగా రాష్ట్ర బడ్జెట్ సంతోషం కలిగించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి కలిగించేలా ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ విద్యా మహిళా మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనమనిఆయన అన్నారు. ఈ బడ్జెట్ పేద ప్రజలకు జీవన ప్రమాణాలు పెంచేలా ఉందని ఆయన కొనియాడారు. గూడు లేని నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేసేలా ఈ బడ్జెట్ ఉన్నదని వారన్నారు ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కూరగాయల కొమురయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి పాత సత్యలక్ష్మి నాయకులు మానుపాటి పరశురాం, వంగపల్లి మల్లేశం,లింగంపల్లి కిరణ్, అంబాటి చంద్రశేఖర్ యాదవ్, చిలుక ప్రభాకర్, అడిగా జయపాల్ రెడ్డి, ఎల్లా గౌడ్,జాగిరి శ్రీకాంత్, పోతుగంటి వెంకన్న, ఇన్నారం సాగర్, తదితరులు ఉన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా లో రోడ్ ప్రమాదాల పోలీస్ ప్రత్యేక చర్యలు



**వేములవాడ, జూలై 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

ప్రజల సురక్షిత ప్రయాణానికి జిల్లాలో ప్రధాన రహదారులు వెంబడి ముల మలుపుల వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించడానికి రోడ్ల పై మూల మలుపుల వద్ద భారీ కేడ్స్, రబ్బర్ స్టిప్స్, సైన్ బోర్డ్స్,లను ఏర్పాటుతో పాటుగా డేంజర్ బోర్డ్స్ ఏర్పాటు, రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం జరుగుతుంది.

# ఐపీఎల్ 2025 వేలం -కొత్త రూల్స్ ఇవే...




క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ మెగా వేలంలో కొన్ని నిబంధనలు దాదాపు ఖరారయ్యాయి. జులై 31న ఫ్రాంచైజీలతో ఐపీఎల్ నిర్వాహకులు సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ మీటింగ్ అనంతరం అధికారికంగా కొత్త రూల్స్‌ను ప్రకటిస్తారు. అయితే మునపటిలా కాకుండా ఈ సారి మెగా ఆక్షన్ భిన్నంగా సాగుతుందని సమాచారం. ప్రముఖ జాతీయ మీడియా ప్రకారం.. కొన్ని ఫ్రాంచైజీలు ఊహించని విధంగా డిమాండ్లు చేశాయి. కనీసం ఆరుగురు ప్లేయర్లకు రైట్ టూ మ్యాచ్ కార్డ్ ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించాలని కోరింది. దాంతో పాటు నలుగురు నుంచి ఆరుగురు ఆటగాళ్లను రిటైన్డ్ చేసుకునేలా అవకాశం ఇవ్వాలని పేర్కొంది. అయితే దీనిపై బీసీసీఐ సానుకూలంగా స్పందించలేదు. అలా చేస్తే వేలం చప్పగా సాగుతుందని భావిస్తుంది. కానీ ఫ్రాంచైజీలకు అనుకూలించే కొత్త నిబంధనలు చేర్చనున్నారు. రూ. 90 కోట్ల శాలరీ క్యాప్‌ను రూ. 130 నుంచి రూ. 140 కోట్లకు పెంచనున్నారు. అంటే ఫ్రాంచైజీల పర్సు వ్యాల్యూ భారీగా పెరగనుంది. మెగా వేలాన్ని ప్రతి అయిదేళ్లకు ఒకసారి నిర్వహించాలని కొన్ని ఫ్రాంచైజీలు కోరుతున్నాయి. దీని గురించి సమావేశంలో చర్చించి సానుకూలంగా నిర్వాహకులు స్పందించే అవకాశం ఉంది. అయితే మూడు నుంచి నాలుగేళ్లకు మాత్రమే పెంచే ఛాన్స్ ఉంది. ఇక అయిదుగురు ప్లేయర్లను ఫ్రాంచైజీలు రిటైన్డ్ చేసుకునే అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తుంది. కానీ రైట్ టూ మ్యాచ్ కార్డ్ (ఆర్‌టీఎమ్) గురించి ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీని వల్ల కొన్ని సానుకూలతలు, ప్రతికూలతలు ఉండటంతో ఆలోచిస్తోంది. ఆర్‌టీఎమ్‌లో పాజిటివ్ ఏంటంటే.. మార్కెట్ విలువకు తగ్గట్లుగా ప్లేయర్‌కు ధర పలుకుతుంది. ఇక నెగిటివ్ విషయానికొస్తే.. కీలకమైన ఆటగాళ్లను తమ జట్టుతో నిలుపుకోవాలని ఓ ఫ్రాంచైజీ భావించిన పరిస్థితుల్లో.. ఇతర ఫ్రాంచైజీలు ఉద్దేశపూర్వకంగా ఆ సదరు ప్లేయర్ల ధరను అమాంతం పెంచే అవకాశం ఉంది. 2021 మెగా వేలంలో ఆర్‌టీఎమ్‌లు లేవు. కాగా, ఈ నెలాఖరున మీటింగ్ గురించి ఫ్రాంచైజీలకు ఐపీఎల్ సీఈవో హేమింగ్ అమిన్ గురువారం ఉదయం మెసేజ్‌లను పంపారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ భేష్ - నక్క రాములు గౌడ్



**గజ్వేల్ జులై 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యా వైద్య వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత కల్పించడం పట్ల గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ఏడు మాసాల్లోనే ప్రజల సంక్షేమం కోసం ఆశాజనకమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని రాష్ట్ర అభివృద్ధి కోసం వైద్య ఆరోగ్య శాఖకు 11.468 కోట్లు విద్యాశాఖకు 21.292 కోట్లు గృహజ్యోతికి 2.418 కోట్లు గృహ జ్యోతి పథకానికి 2.418 కోట్లు ఎస్సీ సంక్షేమానికి 33.124 కోట్లు ఎస్టీ సంక్షేమానికి 17.05 6 కోట్లు మైనార్టీల సంక్షేమం కోసం 3,003 కోట్లు పరిశ్రమల శాఖకు 774 కోట్లు వ్యవసాయ నీటిపారుదల శాఖకు 22.31 కోట్లు కేటాయించగా అన్ని సంక్షేమ పథకాల కోసం 2.91 , 150 కోట్లతో బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం ఎస్సీ ,ఎస్టీలకు 6 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వ మందిస్తుందని, గత ప్రభుత్వ పాలనలో గొర్రెల పెంపకం దళిత బంధు పథకాలలో అధికార పార్టీ నేతలు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు అజ్గర్ , పట్టణ రైతు సేవ అధ్యక్షులు మల్లారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు జంగం వెంకట్ గౌడ్ ,డప్పు గణేష్ , దయ్యాల యాదగిరి, శ్రావణ్ కుమార్, అజీమ్, ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## గంజాయి వినియోగదారులను గుర్తించి తల్లిదండ్రుల సమక్షంలో

# కౌన్సిలింగ్ నిర్వహించిన మందమర్రి సిఐ



**మంచిర్యాల్ జులై 25 (మన వార్త ప్రతినిధి)**

గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ లో గంజాయి సేవించుటకి అలవాటు పడి తమ జీవితాన్ని చేతులారా నాశనం చేసుకుంటున్నా కొంతమంది యువకులను గుర్తించి యువకుల తల్లిదండ్రుల సమక్షంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. మందమర్రి పట్టణంలో గంజాయి తాగే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి ఎల్లప్పుడు వారి కదలికలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. 2024 జనవరి నుండి ఇప్పటివరకు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 9 మంది గంజాయి అమ్మే నేరస్థులపై 06 ఎన్డీపీస్ కేసులు నమోదు చేసి 3.3 కిలోల గంజాయిని, 13 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నాం, అదేవిధంగా 9 మంది పాత నేరస్తులపై హిస్టరీ షీట్స్ ను కూడా ఓపెన్ చేయడం జరిగింది. అధికారుల యొక్క ఉత్తర్వుల ప్రకారం గంజాయి తాగే అలవాటు ఉన్న యువకులను గుర్తించి, తల్లి తండ్రుల తో పాటుగా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గల డి అడిక్షన్ సెంటర్లో డాక్టర్ల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి గంజాయి మానడానికి మందులను కూడా డాక్టర్ల ద్వారా అందించినట్లు తెలిపారు. పోలీస్ వారి హెచ్చరికగంజాయి రహిత రాష్ట్రం లక్ష్యంగా పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలో భాగంగా మందమర్రి పట్టణంలో గంజాయి నివారించడానికి గంజాయి సంబంధిత నేరాలు చేసే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేయుటకు వెనుకాడబోమని, గంజాయి అడ్డలను గుర్తించి అట్టి ప్రదేశాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు, పాత నేరస్తులపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని, వారు తమ పద్ధతిని మార్చుకొని మంచిగా బతకాలని హెచ్చరించారు. ప్రజలకు సూచనగంజాయి అమ్మే వారు, రవాణా చేసే వారు, తాగే వారి గురించి , ఎలాంటి సమాచారం ఉన్న పోలీసువారికి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, గంజాయి నివారణకు ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ ఎస్ఐ రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# సుజాతనగర్ మండల కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక నాయకుల సన్నాహక సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 25( మన వార్త ప్రతినిధి )**

దళిత గ్రామాలలో సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంతో ముందుకు సాగుతామని వెల్లడిమండలంలో ఉన్న దళిత గ్రామాల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ఉద్యమించాలనే నిర్ణయంలో భాగంగా ,గురువారం నాడు సుజాతనగర్ మండల కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక సమావేశం దామెర్ల సర్వేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ మాదిగ బుడగ జంగాల గ్రామాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని ,మండల దళిత గ్రామాల అభ్యున్నతి కృషితో పాటు అంబేద్కర్ ఆలోచన విధానం వ్యాప్తి పరచేందుకు గ్రామ గ్రామాన చైతన్య సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు " దళిత జాతి విచ్ఛిన్నం కోసం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్ ఆదిపత్యదారుల ఆగడాలను అడ్డుకట్ట వేయాలి ఈ కమిటీ తీర్మానించిందని ,రాజ్యాంగ రక్షనే ప్రధాన ధ్యేయంగా, మహనీయుల ఆశయ సాధనే కర్తవ్యం గా దళితులం అందరం ఒకటిగా ముందుకు సాగుతామని వారు పేర్కొన్నారు ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ప్రకటించిన అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారులిఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు కత్తి వెంకన్న ,కాకటి బాబు, మురిపిటి నాగేష్, కనుకుంట్ల నిర్మల, మురిపిటి రాములు, మంద రాజు, కత్తి బాలకృష్ణ ,గుండేటి వెంకట రాములు, సిరిగిరి మురళి, వేల్పుల భాస్కర్, సిరిగిరి రవి, మురిపిటి మాధవరావు ,గుండేటి ఆదినారాయణ ,తడికమల్ల దిలీప్, అంకి శెట్టి రామకృష్ణ ,కత్తి యోగేష్, సిద్దెల నరేందర్ ,గంగపురి వెంకటేశ్వర్లు, కత్తి కృష్ణ ,కేసు పాక వెంకటేశ్వర్లు ,గుండేటి రాములు, మురిపిటి గణేష్ ,గార్ల రవి ,గుండేటి బాలకృష్ణ, మంద చంటి, తోకల వెంకటేశ్వర్లు ,ఈట కృష్ణ ,కాకటి తిరుపతయ్య ,సీలపోగు సురేష్,బొజ్జ జాను, గుర్రం నరేందర్, కత్తి నరేష్, గుర్రం భార్గవ్, కోండ్రు వెంకటేశ్వర్లు, పసుపులేటి నాగేశ్వరరావు ,నిడిగొండ కృష్ణ ,కళ్యాణం చిన్నరామయ్య, గంజాయి గబ్బర్ సింగ్ ,కళ్యాణం నరసింహారావు, చిరవాటి పండు, సిరిగిరి భాస్కర్, పసుపులేటి కృష్ణ, కళ్యాణం రామకృష్ణ ,గుండేటి గోపయ్య ,గార్ల రాజు ,మురిపిటి ముతేష్ ,కాకటి నరసింహారావు, మురిపిటి సాయిబాబు, కాకటి నరేష్, పెంబుల నరసింహారావు ,బుట్టి శ్రీను, కాకటి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారులి